పేద కుటుంబానికి పెద్ద ఆపద

- కిడ్నీలు చెడిపోయి మంచం పట్టిన కుటుంబ పెద్ద
- వైద్యం కోసం డబ్బులు లేక అవస్థలు
- దాతలు సహకరించాలని వేడుకోలు

కిడ్నీ వ్యాధితో మంచం పట్టిన సురేశ్‌కుమార్

కట్టంగూర్, సెప్టెంబర్ 15 : అతడిది పేద కుటుంబం. నిత్యం కూలికి వెళ్తే వచ్చిన డబ్బులతో భార్య, ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నాడు. ఇంతలోనే అతడి రెండు కిడ్నీలు చెడిపోవడంతో మంచాన పడ్డాడు. వైద్యం చేయించుకునే స్థోమత లేక, కుటుంబ పోషణ కోసం చేతిలో చిల్లిగవ్వలేక ఆ కుటుంబం అవస్థలు పడుతున్నది. దాతలు సాయం అందించాలని కోరుతున్నది.

కట్టంగూర్‌లోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మేడి సురేశ్‌కుమార్(40) మట్టి ఇటుకల తయారీ పరిశ్రమలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇతడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఆస్తి పాస్తులు ఏమీ లేవు. కేవలం రెక్కల కష్టంపైనే బతుకుతున్నాడు. పడిలేస్తూ సాగుతున్న అతడి జీవితంలో ఆపదొచ్చి పడింది. ఆరు నెలల క్రితం సురేశ్‌కుమార్ అనారోగ్యం బారిన పడడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లి చూపించగా అతడి రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయని వైద్యులు తెలిపారు. అప్పటి నుంచి నల్లగొండ, హైదరాబాద్‌లోని పలు ఆస్పత్రులకు వెళ్లి రూ.5లక్షలు పెట్టి వైద్యం చేయించారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. కిడ్నీ మార్పిడి ఒక్కటే పరిష్కారమని, అందుకు రూ.13లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ప్రతి రోజు కూలి పనులకు వెళితేనే పూటగడవడం కష్టంగా ఉన్న ఆ కుటుంబం ఏమి చేయాలో తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. వారానికి మూడు సార్లు నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటూ తాత్కాలిక ఉపశమనం పొందుతూ దినదినగండంగా బతుకీడుస్తున్నాడు సురేశ్‌కుమార్. చేతిలో చిల్లి గవ్వ లేక, రోజు రోజుకు సురేశ్‌కుమార్ ఆరోగ్యం క్షీణిస్తుండడంతో భార్య, పిల్లలు తల్లడిల్లుతున్నారు. ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించడం ద్వారా పేద కుటుంబ పెద్దకు ప్రాణభిక్ష పెట్టాలని వేడుకుంటున్నారు. దాతలు ఏపీజీవీబీ, కట్టంగూర్, ఖాతా నంబర్ 73054911859 (I.F.S.C CODE APGV0006255), ఫోన్ పే నంబర్ : 9666057008కు సాయం అందించాలని కోరుతున్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : డీఎస్పీ


శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 15 : రక్తదానం ప్రాణదానంతో సమానమని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. ఆదివారం మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో మహ్మద్ ప్రవక్త జయంతి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో ఏండ్లుగా హిందూ ముస్లింలు అన్నదమ్ములాగా కలిసి ఉండడం నల్లగొండ పట్టణ ప్రత్యేకత అన్నారు. మిలాద్ కమిటీ బ్లడ్ డొనేషన్ కాయ్యపులో కులమతాలకు అతీతంగా యువకులు రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణ ప్రజలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలు శాంతియుతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. శిబిరంలో 150 మందికి పైగా రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ మసియొద్దీన్, ఉపాధ్యక్షుడు హబీబ్ మహ్మద్, కార్యదర్శి ఎండీ ఫసియొద్దీన్, కోశాధికారి అహ్మద్ ఇమ్రాన్, సీపీఎం నాయకులు సయ్యద్ హాశం, ఎస్ఐ సురేశ్ పాల్గొన్నారు.

కుల గణనపై మాట మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15: తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కుల గణన చేపడతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మారుస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలో లేనప్పుడు ఒకలాగా, అందలమెక్కాక మరోలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కుల గణన చేసిన తర్వాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓటు గణన చేస్తామనడం సరికాదన్నారు. రాజ్యాధికారం దిశగా బీసీలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, ఉపాధ్యక్షుడు విజయ్, సంఘం నాయకులు వేములు నర్సింహ, ముద్దం నర్సింహ, చెన్నారపు సత్తయ్య పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చైర్మన్ శ్రీనివాస్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫోరం నాయకులు

రామగిరి, సెప్టెంబర్ 15: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమకారుల చైతన్య యాత్ర ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. యాత్ర బృందానికి జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి గడియారం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫోరం చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నెల 27న హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సన్మానోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు కుక్కముడి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్, కార్యదర్శి అద్దంకి రవీందర్, నాయకులు పోతు జ్యోతిరెడ్డి, పటోళ్ల సురేందర్‌రెడ్డి, శ్యామల, ముస్తఫా, నాగభూషణం పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 15 : భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తున్నదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నల్లగొండలోని పెద్దబండలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ, ప్రజా నాట్యమండలి శౌర్య యాత్ర బృందం కళాకారుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం లాంటి వారెందరో దొరలు, జమిందారులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. వారి పోరాట స్ఫూర్తితో ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఎస్ఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కట్టా నర్సింహ, అనంతుల శంకరయ్య, ఎండీ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, సరోజ, బూతం అరుణ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి ఘనంగా పూజలు

- చివరి రోజు అన్నదానాలు, ప్రసాదాల పంపిణీ

వీటీకాలనీలో అన్నదానం చేస్తున్న కంచర్ల రమాదేవి, కమిటీ సభ్యులు

శ్రీనగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

నల్లగొండ ఎన్‌జీ కాలనీలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చాడ కిషన్ రెడ్డి, డీఎస్పీ శివరామ్ రెడ్డి


నల్లగొండలోని బోయవాడ వినాయక విగ్రహం వద్ద పూజలు

రామగిరి, సెప్టెంబర్ 15: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా గణపతి మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం నిమజ్జనం జరుగనుండగా చివరి రోజు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. నల్లగొండలోని సావర్కర్‌నగర్ రోడ్డు నం1లో త్రిశూల్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద యువసేన బాధ్యులు ముచ్చర్ల సత్యవెంకట కృష్ణ ప్రసాద్,కరుణ దంపతులు పూజలు చేశారు. గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు పట్టణంలోని వివిధ మండపాలను సందర్శించి పూజలు చేశారు. సోమవారం నిమజ్జనం శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

48వ వార్డులో అన్నదానం

నల్లగొండ : జిల్లా కేంద్రంలోని 48వ వార్డులోని ఎన్జీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. డీఎస్పీ శివరాంరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యామ కవితా దాయకర్, కాలనీ అధ్యక్షుడు నాంపల్లి మనోహర్, పారెపల్లి శ్రీనివాస్, సోమిరెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తరుణ్ రాజు పాల్గొన్నారు. వీటీ కాలనీ ఫేజ్3లో అన్నదానంలో కమిటీ సభ్యులు వినోభారెడ్డి, వెకటయ్య, వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఆర్డీఓ

సావర్కర్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

త్రిపురారంలో అన్నదానం చేస్తున్న నాయకులు

నార్కట్‌పల్లిలో యజ్ఞం నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

నాటక సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా పరిమ రామాతారం

రామగిరి, సెప్టెంబర్ 15: నాటక సమాఖ్య జిల్లా కమిటీని ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవనంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పరిమ రామావతారం, ప్రధాన కార్యదర్శిగా జీఎల్. కుమార్, కార్యదర్శులుగా పి.శ్రీనివాస్, పి.రంగనాయకులు, ఉపాధ్యక్షులుగా వి.భాస్కర్, పాల్వాయి వెంకటేశ్వర్లు, ఎ.మోహన్‌రావు, జయరాములు, కోశాధికారి పీవీ లక్ష్మీనారాయణ, సహాయ కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎం.శ్రీకాంత్‌తోపాటు 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా కోమలి కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడిగా బక్క పిచ్చయ్య, సాంస్కృతిక కళా కేంద్రం(మిర్యాలగూడ) అధ్యక్షుడు పులి కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్మూరి వెంకటేశ్వర్లు వ్యహరించారు.

రేపు అన్నమాచార్య సంకీర్తన

రామగిరి, సెప్టెంబర్ 15: అన్నమాచార్య సంకీర్తన ప్రచార సమితి ఆధ్వర్యంలో ఈ నెల 17న జిల్లా కేంద్రంలో అన్నమయ్య సంకీర్తన గానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ పురుశోత్తమాచార్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగిరిలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం, అన్నమయ్య కళా వేదికలో రాత్రి 7గంటలకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

గుర్రంపోడు, సెప్టెంబర్ 15: పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడిగా ఎండీ గౌస్ మొహియొద్దీన్, కార్యదర్శిగా వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం నల్లగొండలోని లెక్చరర్స్ భవన్‌లో సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా తీగల శంకరయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 15 : మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కొండ ఎల్లయ్యకు చెందిన పాడి గేదె ఆదివారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. గేదెను గ్రామ శివారులోని చెరువు వద్ద మేపుతుండగా మోటర్లకు సంబంధించిన విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని పేర్కొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మిర్యాలగూడ/మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 15 : మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన గొడుగు మహేశ్(23) మండలంలోని అవంతీపురం గ్రామ శివరారులోని అటవీ ప్రాంతంలో ఆదివారం ఉరేసుకొని మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గొడుగు మహేష్(23) బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 10న కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అవంతీపురం శివారు ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోగా... గమనించిన రైతులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఆ మృతదేహం మహేశ్‌దిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఏఎస్ఐ ఉమాపతి తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

దామరచర్ల, సెప్టెంబర్ 15: మిర్యాలగూడ నుండి ఆంధ్రాకు తరలిస్తున్న 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ రవికుమార్ తెలిపారు. మిర్యాలగూడ నుంచి బొలేరో వాహనంలో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లుగా సమాచారం అందడంతో వాడపల్లి చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వైద్య సిబ్బంది లేక రోగుల అవస్థలు

- విషజ్వరాల నివారణ పట్టని వైద్యారోగ్యశాఖ

నిడమనూరు పీహెచ్‌సీలో వైద్యుడు రాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీ

నిడమనూరు, సెప్టెంబర్ 15 : మండలంలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి విషజ్వరాలు విజృంభిస్తుండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. విషజ్వరాల బారిన పడిన పేద, మధ్య తరగతి ప్రజలు మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి వస్తే అక్కడ వైద్య సిబ్బంది అందుబాటులో లేక ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చు చేస్తూ అప్పుల పాలవుతున్నారు. ఏఎన్ఎంలు గ్రామాల్లో ఉండి జ్వర పీడితులకు సలహాలు అందిస్తూ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లాల్సి ఉండగా అవేవీ జరుగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటింటి జ్వర సర్వే కూడా మొక్కుబడిగా సాగుతున్నదనే విమర్శలు ఉన్నాయి. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కోసం రోగులు రాగా సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. కేవలం ఫార్మసిస్ట్ జలీల్ మాత్రమే దవాఖానకు వచ్చారు. విషజ్వరాల తీవ్రత నేపథ్యంలో అందుబాటులో ఉండాల్సిన వైద్యాధికారి, సిబ్బంది లేక పోవడంతో తాము స్థానిక ప్రైవేటు వైద్యుల వద్దకు వెళ్లాల్సి వస్తున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పీహెచ్‌సీలో వైద్యాధికారి, సిబ్బంది అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై వైద్యాధికారి డాక్టర్ రఫీని వివరణ కోరగా ఆదివారం కావడంతో విధులకు హాజరు కాలేదని తెలిపారు. జ్వర సర్వే నిర్వహిస్తూ విషజ్వరాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గోవిందమ్మకు మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు నివాళి

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 15 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నబీమోజు నాగార్జునాచారి మాతృమూర్తి గోవిందమ్మ వృద్ధాప్య సమస్యలతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం వారి ఇంటికి వెళ్లి గోవిందమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, మట్టపల్లి సైదయ్యయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, ఆంగోతు లలితా హతీరాంనాయక్, కట్టా మల్లేశ్‌గౌడ్, జెర్రిపోతుల రాములుగౌడ్, చిర్ర మల్లయ్యయాదవ్, పునాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ భర్తపై కత్తితో దాడి

తీవ్రగాయాలు.. హైదరాబాద్ తరలింపు

గాయపడిన శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం, సెప్టెంబర్ 15: త్రిపురారం మండల మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ భర్త అనుముల శ్రీనివాస్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన అనుముల రాజేందర్‌రెడ్డి ఆదివారం కత్తితో దాడి చేశాడు. ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని వినాయక మండపం వద్ద మాజీ ఎంపీపీతో పాటు ఆమె భర్త మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఇంటికి వెళ్లి విశ్రమించారు. సాయంత్రం 4గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన అనుముల రాజేందర్‌రెడ్డి ఆయన ఇంట్లోకి ప్రవేశించి తన భూమి తగాదా విషయంలో తనకు న్యాయం చేయలేదనే కక్షతో ఇంట్లో నిద్రిస్తున్న శ్రీనివాస్‌రెడ్డిపై కత్తితో దాడి చేశాడు. ఇది గమనించిన అనుముల పాండమ్మ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోగా రాజేందర్‌రెడ్డి అక్కడి నుంచి పారిపోయాడు. గాయపడిన శ్రీనివాస్‌రెడ్డిని కుటుంబ సభ్యులు మిర్యాలగూడలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. శ్రీనివాస్‌రెడ్డి భార్య అనుముల పాండమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

వరద బాధితులకు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సాయం

బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నకిరేకల్, సెప్టెంబర్ 15 : నకిరేకల్ పట్టణానికి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కండ్రిగలోని వరద బాధితులకు సాయం అందిస్తున్నారు. ఆదివారం 300 మంది బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందించినట్లు ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేశ్ తెలిపారు. స్నేహితులంతా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకొని ప్రతి నెల రూ.200 చొప్పున జమ చేస్తూ ఆపదలో ఉన్న వారికి సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పలువురి పరామర్శ

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 : మండలంలోని గోపలాయపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ నాంపల్లి జనార్దన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ఆదివారం ఆయనను పరామర్శించారు. వారివెంట నాయకులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, మిర్యాల రాములు, బొల్లెద్దు సైదులు ఉన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం : సీపీఐ

మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

చండూరు, సెప్టెంబర్15 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు ఉజ్జని రత్నాకర్‌రావు, పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఈ నెల 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని లక్కినేనిగూడెంలోని కారింగ్ రాములు, కస్తాల గ్రామంలోని మెండు రామచంద్రారెడ్డి, బొమ్మరబోయిన మారయ్య స్మారక స్తూపాల వద్ద వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీశ్‌కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు చల్లం పాండురంగారావు, మండల సహాయ కార్యదర్శి పల్లెయాదయ్య, వెంకటేశ్వర్లు, నాయకులు తిప్పర్తి రాములు, వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే వెట్టి నుంచి విముక్తి

చందంపేట : కమ్యూనిస్టులు చేసిన పోరాటంతోనే నైజాం నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ముడుదండ్ల గ్రామంలో ర్యాలీ, సభ నిర్వహించారు. సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములై అమరులైన వారి స్మారక స్తూపాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, నాయకులు దేప సుదర్శన్‌రెడ్డి, ఎండీ.మొయినొద్దీన్, శ్రీరామదాసు కనకాచారి, రామస్వామి, వలమల ఆంజనేయులు పాల్గొన్నారు.

నర్సింహాచార్యులకు జాతీయ పురస్కారం

పురస్కారం అందిస్తున్న కృష్ణమాచార్యులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 15 : మండల కేంద్రానికి చెందిన అందోజు నర్సింహాచార్యులకు తెలంగాణ తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు జాతీయ పురస్కారాన్ని అందించారు. ఆదివారం మండలంలోని జువ్విగూడెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సింహాచార్యులుకు వేదిక గౌరవ సలహాదారుడు అద్దంకి కృష్ణమాచార్యులు పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు. పౌరోహిత్యం, ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో ఆయన చేస్తున్న సేవలకు గానూ పురస్కారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కూరెళ్ల నర్సింహాచార్యులు, అందోజు మహేందర్, స్థానికులు పాల్గొన్నారు.

కండక్టర్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

ప్రకాశ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

శాలిగౌరారం, సెప్టెంబర్15 : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ వైద్యుల ప్రకాశ్ కుటుంబానికి అతడి స్నేహితులు అండగా నిలిచారు. ఆదివారం ప్రకాశ్ స్నేహితులు(1989టెన్త్,1991 బ్యాచ్ ఇంటర్ విద్యార్థులు) గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్నేహితులంతా కలిసి రూ.1.5 లక్షలను మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో కొండ శ్